

# పరిధులూ-ప్రమేయాలూ

దగ్గుమాటి పద్మాకర్

అన్నం తింటున్నంతసేపూ ఆలోచిస్తున్నాడు ఆనందరావు కూతురితో విషయాన్ని ఎలా మొదలు పెట్టాలా అని.

అప్పటికే అడిగింది భార్య – "ఏంది? ఏదో ఆలోచిస్తున్నట్టున్నారు?" అని.

"ఏం లేదు! చంద్రానికెన్నోయేడు వడుస్తూంది?"

"ఏదైనా సంబంధం వచ్చిందా?"

"ఎన్నో యేడంటే సంబంధం అంటావేందే? దానికీ దీనికీ సంబంధం ఏమిటి?"

తను చేసే చర్యలేవీ భార్యతో చెప్పడం పెద్దగా ఇష్టం వుండదు ఆనందరావుకి. దానికి కారణముంది. ఆలోచనల్లో బాగా వెనుకబాటుతనం వున్న భార్యని చర్చలతో మార్చలేక, ఏకపక్షంగా తనే నిర్ణయం తీసుకుని ఒకేసారి ప్రకటించడం అలవాటు చేసుకున్నాడు. ఇందుకు తనకు సమాజంలోని పురుషాధిక్యత బాగా ఉపయోగపడుతూ వస్తూంది.

# మా ఆవిడకి మంత్రాలొచ్చు




ఆకలేసిన మా పసిపిల్లాడికి
పాల సీసా అయిపోతుంది

ఉక్కపోస్తున్న మా నాన్నగారికి
విసనకర్రైపోతుంది...

తిక్కొచ్చిన తన అత్తగారికి
నడ్డి కింద పీట అయిపోతుంది.

రాత్రి పడగ్గదిలో నాకు
రగ్గైపోతుంది...

పొద్దున్నే మా వాకిట్లో
ముగ్గైపోతుంది.

మా ఆవిడకి మంత్రాలొచ్చు.

— తనికెళ్ళ భరణి

"ఉన్నట్టుండి దాని వయస్సు మాటెత్తితే అలా అనుకున్నాను లెండి" కొంచెం నిష్ఠూరపడింది భార్య.

"అందుకేలేవే! ఆ మాటకాస్తా దాని చెవినేసి విషయాన్ని పీకల మీదికి తేకు. దానితో మాట్లాడాలి ముందు"

"మాట్లాడను గాని అబ్బాయెవరు యింతకీ?"

"ఆలూలేదు – చూలూ లేదనీ.. అబ్బాయి విషయం యెందుకే? ముందు అదొప్పుకోవాలిగా!"

"ఎందుకొప్పుకోదూ? కులాంతరమా ఏమిటి?" విషయాన్ని కూపీ లాగడంలో సి.బి.ఐ.కి ఎంత మాత్రమూ తీసిపోదు ఆనందరావు భార్య.

నవ్వుతూ చూశాడు భార్యవేపు.

"నిజమేనే! అబ్బాయి బ్యాంకిలో క్లర్కు. కులాంతరమంటే మనకంటే పై కులమేననుకో!"

"అంటే, కట్నం గిట్నం ఏమీ లేదుకదా! అబ్బాయి బాగుంటాడా! బాగుంటే నిక్షేపంగా చేసుకుంటుంది లెండి! మన స్థితిగతులేపాటివో దానికి మాత్రం తెలీదూ!"

"అబ్బ! నిర్ణయం తీసుకోకే! దాని సంగతి తెల్సి కూడా నువ్వు.."

"ఇందులో తప్పేముందండీ! మీరైనా, నేనైనా దాని మంచికే గదా మాట్లాడేది! అయినా కన్నవాళ్ళం.."

"కన్నవాళ్ళమే! దాన్నడగాలిగా!"

"చిన్నపిల్ల! దానికేం తెలుసండీ!"

"నువ్వుండవే అబ్బ! ఇప్పడేం చేస్తుందో చూడు"

భార్య కూతురు గదివేపు రెండడుగులు వేశాక పిల్చి మళ్ళీ చెప్పాడు ఆనందరావు– "నువ్వు దానితో ఏమీ మాట్లాడొద్దు. నిద్రపోతోందో? చదువుకొంటూందో చూడు చాలు"

భార్య వెళ్ళాక క్షణం ఆలోచనలో పడ్డాడు ఆనందరావు

** ** **

ఆనందరావు దళిత సంఘం జిల్లా నాయకుడు. వృత్తిరీత్యా కాలేజీ లెక్చరర్. కులం రీత్యా హరిజన. వయస్సు నలభై దాటింది.

తమ పార్టీ రాష్ట్ర అధ్యయన తరగతుల్లో భాగంగా పక్క జిల్లాకు "దళిత సంస్కృతి" అనే అంశంపై పాఠం చెప్పేందుకు మూడు రోజుల ముందు వెళ్ళాడు ఆనందరావు.

రెండవ రోజు పాఠం ముగిశాక అన్నాడు – "ఎవరైనా నా పాఠంపై ప్రశ్నలు, అనుమానాలు వుంటే అడగచ్చు లేదా చీటిలైనా పంపవచ్చు"

ఆ తర్వాత ఆనందరావు తనకొచ్చిన కొన్ని ప్రశ్నలకు సావధానంగా జవాబులు చెప్పాడు. అయితే ఆ జిల్లా కన్వీనర్‌గా వుంటున్న శంకర్ అనే యువకుడు పంపిన చీటీయే ఆయన్ను కొంత ఇబ్బంది పెట్టింది. అందులో ఇలా వుంది.

"మీరు చెప్పిన క్లాసులో సమాజంలో కులం అంతరించిపోవడానికి కులాంతర వివాహాలు జరిపించడం సరయిన మార్గమన్నారు. మన సభ్యులందరూ కులాంతర వివాహాలనే తమ కుటుంబాలలో జరిపించాలని సూచించారు. వివిధ కులాల నడుమ స్నేహ సంబంధాలను కలిగించాలంటే రక్త సమ్మిశ్రణమే సరయిన మార్గమని డా. అంబేద్కర్ చెప్పినట్లు కూడా చెప్పారు. కులాంతర వివాహాలు చేసుకోవడం మన ప్రణాళికలో మొదటి అంశంగా ఈ మధ్యనే చేర్చామన్నారు. సంతోషం. ఇది నిజంగా నేను అంగీకరిస్తున్నాను. నమ్ముతున్నాను. సూటిగా ఇక విషయానికి వస్తే, నేను మీ అమ్మాయి చంద్రావతిని వివాహం చేసుకోవాలని అభిలషిస్తున్నాను. మీరు ఏమంటారు? కులం, ఉద్యోగం మీకు తెలిసిందే. ఇందుకు మీ అంగీకారం వుంటుందనే అనుకోవచ్చా?"

ఈ చీటీకి వేదికపై సమాధానమివ్వలేదు ఆనందరావు. కొన్ని ప్రశ్నలు ఇప్పటికిప్పుడు సమాధానం చెప్పలేనివిగా వున్నాయని, అవి ఆచరించవలసినవి మాత్రమేనని, ఆచరించే ప్రయత్నం చేస్తావనీ అన్నాడు. అలా అంటూ కోపాన్నీ, నిస్సహాయతను కలగలిపిన చూపు చూశాడు శంకర్‌వేపు.

ఎవరికి వాళ్ళు వీడ్కోలు తీసుకుంటున్నారు. తిరుగు ప్రయాణానికి. అప్పుడు పిలిచాడు ఆనందరావు దూరంగా వున్న శంకర్‌ని.

నిలువు నిదానం లేకుండా ఇటువంటి ప్రశ్నలు పంపరాదనీ, తాను ఆలోచించుకోవాలనీ, అలాగే అమ్మాయిని కూడా అడగాలనీ అన్నాడు.

సమంజసమైన ధోరణిలో అన్నాడు శంకర్.

"ఒక విషయం సార్! నేను మీ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని ప్రేమనుంచో, ఆశనుంచో, పట్టుదల నుంచో మాట్లాడడం లేదు. అలాగని మీ అమ్మాయి పట్ల సదభిప్రాయం లేకుండా యేంపోలేదు. ఆచరణలో మీరు చెప్పిన సూత్రం ఏ క్రమంలో ముందుకు వెళుతుందో పరిశీలించాలనుకున్నాను. అది నాతోనే, నాద్వారానే వెంటనే మొదలు పెట్టాలనుకున్నాను. ఇది తప్పంటారా?"

"ఇంతకీ నీకు మా చంద్రం సరయిన జోడీ అన్న అభిప్రాయం లేదా యేం?" అనుమానంగా అడిగాడు ఆనందరావు.

"నేను పంపిన ప్రశ్నలో హాస్యం లేదు. సత్యం, సత్యాన్వేషణ వున్నాయంతే" సూటిగా చూస్తూ అన్నాడు శంకర్.

ఎవరో పిల్చారు ఆనందరావుని. వస్తానంటూ కరచాలనం చేసి వెళ్ళిపోయాడు ఆనందరావు.

** ** **

"చదువుకొంటూందండీ! పిలవమంటారా?" అంది భార్య.

"పిలు"

చంద్రావతి ఎం.ఎ. చదువుతోంది. తనకీ రాజకీయాలంటే ఇంట్రస్టు వుంది. ఫెమినిస్టు భావాలతో కొంత పరిచయమూ వుంది. తనకంటూ ఒక మిత్ర బృందమూ వుంది. తండ్రితోటి, అతని కోసం వచ్చేవాళ్ళతోటీ, తన స్నేహితురాళ్ళతోటీ సీరియస్‌గా తరచూ చర్చలు చేస్తూవుంటుంది.

సాంఘిక అణచివేతలో దళిత సమస్య లేదా అంటరాని సమస్య మధ్యలో పుట్టిందనీ అంతకు ముందు నుంచే తరాలుగా అణచివేతకు గురవుతున్న స్త్రీల సమస్య అంతకు మించి ప్రాధాన్యతతో కూడుకున్నదనీ ఆమె వాదన. ఆయా కులాల్లోని, స్త్రీలను ప్రధానంగా అణచివేస్తున్నది ఆయా కుటుంబాల్లోని తమ పురుషులేననీ అంటూ వుంటుంది. దళితులుగా ముందు మీకు రాజ్యాధికారమే కావాలంటే – ముందుగా కుటుంబ అధికారాన్ని మన ఇంట్లో అమ్మకివ్వమంటుంది.

"మీ అమ్మకేం తెలుసు చంద్రా! తను తవ్వకాలలో దొరికిన మనిషి" అంటాడు ఆనందరావు.

"మీ దళిత పురుషులేనా రాజకీయాలు, సిద్ధాంతాలు, తత్వం కాచి వడకట్టిన మేధావులు" అంటుంది చంద్రావతి.

"నువ్వు పీడిత కులానికి చెందిన స్త్రీవి కాదా"

అంటాడు తండ్రి. పైగా "పీడిత వర్గమే పీడిత కులం" అంటాడాయన.

"ఏం తెలివితేటలు? ఈ ఎత్తుగడతో మా స్త్రీలను కలుపుకోవద్దు మీరు. పీడిత కులానికి చెందినా నేను స్త్రీని నాన్నా- మేం వాడే చీపుర్లు, మసిగుడ్డలు, అంట్లు - రోజుకి ఒక్కసారైనా అంటుకుంటున్నారా మీ మగాళ్ళు. చివరకు మీరు తిన్నాక మీ ఎంగిలి కంచం కూడా మీకు అంటరానిదే! కాదంటారా?"

"పీడిత కులాల్లో మీరు అంటే దళిత పురుషులు అణచివేతకు గురి చేస్తున్న మా స్త్రీజాతిని కనుక తొలగిస్తే - మీరెంత శాతం నాన్నా - నలభై శాతం కూడా వుండరు" అని తేల్చి పారేస్తుంది.

ఇదంతా గుర్తొచ్చి కూతురితో విషయం చాలా జాగ్రత్తగా మొదలు పెట్టాలనుకున్నాడు ఆనందరావు.

చంద్రావతి వచ్చింది.

"ఏమిటి నాన్నా! ఇప్పుడు పిలిచావు! ఏమైనా వినాలా? లేక ఏమైనా అనాలా?"

మెరుస్తున్న ఆ కళ్ళలో విసుగు. చిరునవ్వుతో గుంటలు పడుతున్న బుగ్గలు. ప్రతిదీ తేల్చుకోవాలన్నట్లుండే ప్రవర్తన. పమిట కొంగును బొడ్లో దోపుకుంటూ వచ్చి మంచం మీద ఒక పక్కన కూర్చుంది.

"మనం ఇంతకు ముందు ఏ విషయం మాట్లాడుకున్నామో గుర్తుందా చంద్రా"

"అదీ.."

"తత్వశాస్త్రం గదండీ" భార్య అందుకుంది.

"ఈ చర్చలో నువ్వెందుకే! నిద్రపోరాదూ!"

"ఉండనీ నాన్నా! మనిద్దరికీ తప్పించి అమ్మకేం సంబంధం లేని విషయమైతే చెప్పండి, నేను పంపిస్తాను" అని నవ్వింది చంద్రావతి.

"సరే! నువ్వూ కూచోవే?" అంటూ మంచంపై జరిగి కూచున్నాడు ఆనందరావు.

"చెప్పండి నాన్నా" అడిగింది చంద్రావతి

"అంబేద్కర్ మీద నీ అభిప్రాయం ఏమిటి చంద్రా?"

విషయాన్ని అప్రస్తుతం నుంచి ప్రస్తుతానికి లాక్కు రావాలన్నది ఆనందరావు ప్లాను.

"ఇంతకు ముందే చెప్పాను గదనాన్నా"

"కొత్త విషయాలేమైనా మీ మధ్య చర్చకు వచ్చాయేమోననీ"

"ఊ... అంబేద్కర్ ఒక స్త్రీగానే గనక పుట్టి వుంటే కుల సమస్యకంటే స్త్రీ సమస్యకే ప్రాధాన్యత ఇచ్చి వుండేవాడేమో నాన్నా! కందుకూరి, రామమోహనరాయ్ వంటి వారి ప్రాధాన్యత కొంత తగ్గి వుండేదేమో! అయినా అది అసంభవం కదనాన్నా! అంబేద్కర్ దళితుడే అయినా పురుషుడు కనుకనే ఆ కాలంలో ఆ మాత్రమైనా చదవ గలిగాడు.



అలాకాక నాలా ఆడదానిలా పుట్టివుంటే తన సర్వశక్తులు పొయ్యికేసి ఊది ఊది ఊపిరి తిత్తయ్యేవాడు. దళిత శక్తయ్యే వాడు కాదు!" మాటలు అయిపోగానే చంద్రావతి పెదవులు విచ్చుకున్నాయి.

"దళిత సమస్యపై స్త్రీలతో చర్చలు జరిపితే ముందుకు సాగదు కానీ కులాంతర వివాహాలపై నీ అభిప్రాయం చెప్పు! అసలీ టాపిక్ మనం మాట్లాడుకోనేలేదు" తనకి కూతురుతో పెళ్ళి విషయం కదపడానికి తగిన గేప్ దొరికిందనుకున్నాడు ఆనందరావు.

"కులాంతర వివాహాలా! చేసుకోవచ్చు! ఇందులో నాకేం అభ్యంతరం అనిపించే అంశాల్లేవే!"

"అది కాదు! కులాంతర వివాహాలు జరిపించడం ద్వారా కులం అంతరించిపోయే అవకాశం ఎక్కువ అనీ అలా జరిపించాలనీ మేం ప్రణాళికలో రాసుకున్నాం. అంబేద్కర్ కూడా చెప్పాడు గదా! నువ్వేమంటావు?"

కళ్ళు మూతలు పడుతున్న తల్లిని ఒక తట్టు తట్టి "నువ్వు మాట్లాడమ్మా" అంది చంద్రావతి.

"టీ కావాలంటే చెప్పండి. తెస్తాను. ఆ మహానుభావుడు చెప్పిన వాటిపై నేను మాట్లాడడమేమిటే?"

"అంబేద్కర్ మనిషేనమ్మా! దేవుడేం కాదు!"

విషయం పక్కకెళుతూందని భార్యని టీ తెమ్మన్నాడు ఆనందరావు. ఆమె వెళ్ళాక చెప్పింది చంద్రావతి.

"ఒక అమ్మాయి, ఒక అబ్బాయి అవగాహనకు వచ్చి కులాంతరం చేసుకున్నా, కులంలోనే చేసుకున్నా అభ్యంతరం లేదుగానీ, ఇలా పనిగట్టుకుని యువతీ యువకులకు పెళ్ళిళ్ళు చెయ్యాలనుకోవడం నాకు నచ్చదు నాన్నా! కులం ప్రాముఖ్యతను అంతరింపజేయడం కోసం వైవాహిక జీవితం ప్రాముఖ్యతనూ, అందులోని సంబంధాలనూ అప్రదానం చేస్తున్నారు మీరు. ఇందులో భయంకరమైన నాయకత్వం, పెద్దరికం, పెత్తందారీతనం వున్నాయి"

పెద్దరికం అన్న పదం కూతురి నోటినుంచి రాగానే జంకాడు ఆనందరావు. మళ్ళీ సందర్భం రాదేమోనని ఆవేశాడు. దగ్గరకు జరిగి.

"సరే! నీకో సంబంధం వుందమ్మా! అబ్బాయిపేరు శంకర్. నాకు మూడేళ్ళుగా తెలుసు. మన ఇంటికి కూడా గతంలో నాలుగైదు సార్లు వచ్చాడు. దళిత సంఘంలో కార్యవర్గ సభ్యుడు. బ్యాంకిలో క్లర్కు. కేస్ట్ బి.సి.లు. కాపులనుకో! ఈ మధ్య బి.సి.ల్లో చేర్చారు. ఇందులో పెత్తందారీతనం ఏముందమ్మా? నిన్నింత చేసిన నాకా హక్కు లేదా చంద్రా?" అని శంకర్ చీటీ పంపడం అంతా చెప్పాడు ఆనందరావు.

చంద్రావతి నవ్వింది. ఆమె కళ్ళు కూడా తళుక్కున నవ్వాయి. ఆస్లేషన్ వున్న ఫ్యాను అప్పుడే అటు తిరగడంతో నొసటిపైన రేగిన వెంట్రుకలు నాట్యం చేస్తూ నవ్వాయి. బిగించి బొడ్లో దోపిన పైటకొంగు ఊడి ఒక్కసారిగా ఎగిరిపడి రెపరెపలాడింది విసురుగాలికి. దాన్నలా వదిలి, గుండెల నిండా గాలిపీల్చి, కొంచెం సర్దుకుని కూర్చుని అంది చంద్రావతి.

"ఖచ్చితంగా నాన్నా! మీరు ఎంత వద్దనుకున్నా పెత్తందారీ భావజాలంలోనే వున్నారు. మీకున్న హక్కు పేరుతో నా హద్దుల్లోకి ప్రవేశిస్తున్నారు మీరు

అందరు తండ్రులకూ మీకూ కొంత తేడా వుంది నాన్నా! మీరు వేదికలెక్కి మాట్లాడేవాళ్ళు. కొంత ఎదిగిన తరహా. మీ పెంపకంలో నేనూ కొంత ఎదిగాను. నా భావాలు నాకుంటాయి గదా! నా జీవితం హద్దుల్లో మీరు ప్రవేశించేప్పుడు, మీ భావాల హద్దుల్లోకి నేను ప్రవేశించాల్సి వస్తుంది. మీరు ఇప్పటికిప్పుడు కులం పోవాలంటే పోదు. ప్రస్తుత ఉద్యమాల ఎజెండాలో 'కులం' అంశాన్ని చేర్చడం వరకే ఆ అంశాన్ని గుర్తించిన వారి బాధ్యత."

టీ తెచ్చిన అమ్మ చేతిలోంచి టీ కప్పను తీసుకుంటూ అంది మళ్ళీ చంద్రావతి - " అమ్మ ఇప్పటికిప్పుడు తన వంటింటి శ్రమకు జీతం కావాలంటే కుదరుతుందా? మానసికపరమైన ఘర్షణ ప్రతికులంలోనూ తప్పదు నాన్నా!

ఒక ఓ.సి. కులస్తురాలైన అమ్మాయి తనకంటే తక్కువ మార్కులు తెచ్చుకుని ఉద్యోగం పొందిన ఎస్.సి. కులస్తురాలిని చూసి నిరుద్యోగం మూలంగా తాను ఏ ఎస్.సి. కులంలోనో పుట్టి వుండవలసిందనుకోవచ్చు!

ఒక హేతువాద యువకుడు తండ్రి తనకు పెట్టిన వెంకటేశ్వర్లు అన్నదేవుని పేరు కారణంగా

సంఘర్షణ పడుతూ వుండవచ్చు. అలాగే కులాంతరం చేసుకున్న వారి పిల్లల్లో తనలో ఏ కులం తాలూకు స్వచ్ఛమైన రక్తమూ లేదన్న ఆవేదన వుండవచ్చు! అదంతా వాళ్ళ చైతన్యాన్ని బట్టి వుంటుంది"

ఆశ్చర్యపోయాడు ఆనందరావు. "అలా కూడా వుంటుందా?"

"ఎందుకు లేదూ! మా ఫ్రెండ్ వసంత అనుం దొకమ్మాయి. తన తల్లిదండ్రులది కులాంతరం. దీనికి తగిన చైతన్యం లేదు. ఇతరులకు అగ్రకులమైన తండ్రి కులమే చెప్పినా – తనను అంతరాల్లో ఆ – ఏదో ఒక కులం కాదన్న భావన పీడిస్తూనే వుంటుందని చెప్పింది."

"అయితే శంకర్‌ని చేసుకోనంటావా?"

"అదుగో! ఆ ప్రశ్నకే కొన్ని హద్దులున్నాయి. నా సమాధానానికి ముందే నన్ను సరెండర్ చేసుకుంటున్నారు"

"ఇక్కడ సరెండర్ ఏముందమ్మా! ఇష్టం లేదని చెప్పు! బలవంతం ఏముంది?"

"అసలు పెళ్ళి చేసుకోవాలా! వద్దా! ఎవర్ని చేసుకోవాలి? ఎవరిని కాదు? ఏ కులంలో చేసుకోవాలి? ఇవన్నీ నా పర్సనల్ కొశ్చన్స్!" ఎడమ రొమ్మును కుడిచేతి చూపుడు వేలితో గుచ్చుకుంటూ అంది చంద్రావతి.

"అసలు పెళ్ళే చేసుకోవా ఏమిటి?" ఒక్కసారిగా ముఖం అంతా ఆశ్చర్యం నింపుకుని ప్రశ్నించాడు ఆనందరావు.

నవ్వుతూ "ఇదీ నా పర్సనల్" అంది

"ప్రేమించి పెళ్ళి చేసుకుంటావా?"

ఓరగా చూస్తూ అంది 'ఇదీ నా పర్సనల్ కాక పోదు!"

"పోనీ! ఎవర్నయినా ప్రేమించావా?"

చంద్రావతి నిండుగా నవ్వింది "ఇది నాన్నా! నా పరిధిలోకి రాని ప్రశ్న!"

"ఎలా రాలేదు?" నొసలు ముడివేసుకున్నాడు ఆనందరావు.

"తండ్రి ఎలాంటి ఉద్రేక స్వభావమూ లేకుండా, ఎవర్నయినా ప్రేమించ వా అని తన బిడ్డను అడిగితే – అంటే మీరు అడిగిన అన్ని ప్రశ్నల్లోకి ఒక రకంగా ఇది మల్టిపుల్ ఛాయిస్ కొశ్చన్ నాన్నా! ఇప్పుడు నా హక్కులు కాపాడుకుంటూ నేను మాట్లాడవచ్చు."

కూతురుకు దగ్గరగా జరిగి, నవ్వుతూ అడిగాడు ఆనందరావు.

"ప్రేమలో పడ్డావా చంద్రా?"

"లేదు నాన్నా"

"అయితే శంకర్‌ని చేసుకోవచ్చు గదమ్మా! మంచి..."

"మళ్ళీ దురాక్రమణ చేస్తున్నారా నాన్నా!"

"నీ ప్రేమ దుర్వినియోగం కాదనే అంటావా?"

"నా అంచనా మీద నాకు నమ్మకముంది. పైగా దుర్వినియోగమే అయినా నా వల్ల వాకొచ్చే ఇబ్బందుల్ని నేనే ఎదుర్కొంటాను"

ఆనందరావుకు ఎక్కడో అనుమానంగానే వుంది. మళ్ళీ అన్నాడు.

"విషయం తెల్పమ్మా! ప్రేమలో పడ్డావు కదూ"

"లేదు నాన్నా! నేను ప్రేమలో పడటం అంటూ జరిగితే నా చర్యలు మీకు ఇన్‌డైరెక్ట్‌గా నైనా తెలిసే ప్రయత్నం చేస్తాను కానీ, ఆ విషయం దాచి మిమ్మల్ని ఒక్కసారిగా ఆశ్చర్యానికి మాత్రం గురి చేయను"

"మరి ఇంత రాద్ధాంతం ఎందుకమ్మా?"

"మీరింకెప్పుడూ నా పరిధిలోకి రాకుండా వుండేం దుకే! నా వ్యక్తిగత విషయాల్లో ఇతరుల ప్రమేయం నేనంగీకరించలేను నాన్నా!"

"మరి... శంకర్... చంద్రా... నా పరిస్థితి..." ఆనందరావు ఏదో అనబోయాడు.

"నే వెళుతున్నా నాన్నా!" వెళ్ళిపోయింది చంద్రావతి.

ఆశ్చర్యంగా చూస్తున్న భార్య కళ్ళలోకి బేలగా చూశాయి ఆనందరావు కళ్ళు.


## పిల్లలు పుట్టని దంపతుల్లారా! విసిగి వేసారిపోయారా?!
## మీకొక ఆశాకిరణం! "డా॥ రమా సంతాన సాఫల్య కేంద్రం"

పిల్లలు పుట్టక పోవడానికి కారణాలనేకం. పిల్లలు పుట్టని దంపతుల పాలిట కల్పతరువు అని కొనియాడబడుతున్న డా॥పాపోలు రమాదేవి గారు, వాటిని దేశ, విదేశాల్లో అధ్యయనం చేశారు. పరిశోధనలు జరిపారు. బహుశా భారతదేశంలోనే ఒకేచోట మరెక్కడా లేనన్ని సౌకర్యాలు కల్పించి స్థాపించిన డా॥ రమా సంతాన సాఫల్య కేంద్రాన్ని ఇప్పుడు మరింత విస్తరించారు. IVF-ET, GIFT, ZIFT, Vaginal Culture - ET (టెస్ట్‌ట్యూబ్ బేబీకై వివిధ పద్ధతులు) తో సహా ఇప్పుడు మైక్రో మ్యానిపులేషన్ అన్న సాంకేతిక పద్ధతిని మీకు అందుబాటులోనికి తెస్తున్నారు. ఈ పద్ధతి ద్వారా IVF (టెస్ట్‌ట్యూబ్ బేబీకై వివిధ పద్ధతుల) లో గర్భధారణకు కష్టతరమైన లేక దుస్సాధ్యమైన కేసులలో సైతం గర్భధారణ జరపడానికి ప్రయత్నిస్తారు.



Dr. Smt. RAMADEVI PAPOLU
M.B.B.S., D.G.O., M.D., (O&G)
M.A.M.S. (VIENNA)
A.A.R.T. & I.V.F. (Gottingen-GERMANY)

ఇప్పటికే వందలాది దంపతులకు సంతాన ప్రాప్తి కలిగింది. మీరూ రండి! సంతాన ప్రాప్తికై శాస్త్రీయయత్నానికి!!

సూచనలు: • ఒక సంవత్సర కాలం కావాలనుకున్నా సంతానం కలుగని దంపతులు వెంటనే సంప్రదించడం ఉత్తమం. • మొదటి సారి ఇక్కడకు వచ్చే దంపతులు ఋతుక్రమం మొదలైన 13వ రోజు నుండి 3 రోజులు రావాలి. • వచ్చే ముందు 5 రోజులు భార్యాభర్తలు దూరంగా వుండాలి. ఒకటి, రెండు సార్లు గర్భస్రావం జరిగిన వాళ్ళు మళ్ళీ గర్భధారణ కోసం ఆగకుండా తప్పనిసరిగా ముందుగానే రావాలి. వివాహంజరిగాక కూడా ఋతుక్రమం సరిగా లేని వాళ్ళు తక్షణం సంప్రదించాలి. లేకపోతే తీరని నష్టం జరగవచ్చు. • తమ పాత రిపోర్టులన్నీ తెచ్చుకోవాలి. • బయటి నుండి వచ్చేవారికి రోజుకి రూ. 100/- నుండి రూ. 200/- లోపుగా గదులు లభిస్తాయి.

**డా. రమా సంతాన సాఫల్య కేంద్రం**
**Dr. Rama's Centre for Fertility**
(A Division of Diana Medical Services Pvt. Ltd)
గోల్డ్ స్పాట్ కంపెనీ ఎదురుగా, అమీర్‌పేట్ బస్ స్టాప్,
హైదరాబాద్ - 500 016
ఫోన్లు : 311255, 312294.

**Facilities Available (for Informantion of Medical Professionals):**
1. Co-Ordinated action between Gynaecologist, Andrologist, Endocrinologist, Psychologist and other specialists. 2. All Investigations in Haemotology, Hormonal Studies, Histosalpingography, Antigen, Anti Body Tests, Chromosomal Analysis, Hystopathology. 3. Trans-Vaginal Sonography for OVULATION studies, OVUM pick-up, functional Ovarian Cyst Aspiration, Intraperitonial Insemination 4. Biopsy of Ovaries. 5. Double puncture diagnostic and Operative laparoscopy 6. Micro Surgery for Tubes, Vas, etc., under operative Microscope. 7. Operative procedures, Myomectomy, repair of congenital Anomalies etc. 8. Hysteroscopy for diagnosis of the Intra - uterine Pathology 9. Artificial Insemination after swim-up technique (sperm of spouse/donor) **IVF Lab for : 1. In-Vitro Fertilization-Embryo Transfer 2. Gamete Intra-Fallopian Transfer 3. Zygote Intra-Fallopian Transfer 4. Vaginal Culture and Embryo Transfer (T O BE INAUGURATED SHORTLY)**